# మ్యానిఫెస్టోపై మిన్నంటిన సంబురాలు



పెద్దపల్లి : మున్సిపల్ చైర్‌పర్సన్ కు స్వీట్ తినిపిస్తున్న మహిళ



పెద్దపల్లి టౌన్ : సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి, అక్టోబర్15: ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రకటించడంతో జిల్లా కేంద్రంలో సంబురాలు మిన్నంటాయి. ఆదివారం గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పటాకులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి మాట్లడారు. సీఎం కేసీఆర్ జనరంజక మ్యానిఫెస్టోను ప్రవేశపెట్టారన్నారు. మరోసారి నిరుపేదలు, రైతులు, మహిళా పక్షపాతిగా కేసీఆర్ నిలిచారని కొనియాడారు. రైతుబంధు ఎకరానికి రూ.16 వేలకు పెంపు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని రూ. 15 లక్షలకు పెంచడం, తెల్ల రేషన్ ఉన్న ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం పంపిణీ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా, ఆసరా పింఛన్లను ఐదు వేలకు పెంచడం, వికలాంగుల పింఛను రూ.6 వేలకు పెంచడం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడం గొప్ప హామీలని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ నాజ్మీన్ సుల్తానామొబిన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, బీఆర్ఎస్వీ కో -ఆర్డినేటర్ సతీష్ గౌడ్, కౌన్సిలర్లు హబీబా బేగం ఖదీర్ ఖాన్, పస్తం హనుమంతు, లైశెట్టి భిక్షపతి, పెంచాల రమా శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, నూర్జహాన్ అష్రఫ్, కో -ఆప్షన్ సభ్యులు రామగిరి చంద్రమౌళి, ఎండీ ఫహీం, జావిద్ , బీఆర్ఎస్ నాయకులు తక్దీర్, కుక్క కనకరాజు, సతీశ్, వెన్నం రవీందర్, రఫీ ఉల్లా ఖాన్, దేవనంది నవీన్, నాంసాని నరేశ్ బాబు, జంబు భాయ్, కమటం శ్రీధర్, మంద రాజేందర్, నాగరాజు, బాలకృష్ణ, పెద్దపల్లి అనిల్, దుస్స సుధాకర్, బైరం నటరాజ్, అడప సంతోష్ పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 15: పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చారు. ఇక్కడ కొంకటి లింగమూర్తి, అంబటి లక్ష్మీ నారాయణ, రాజయ్య, బండ మొగిళి, కట్టెకోలరామ్మూర్తి, పల్లె అనిల్, సుద్దాల వెంకన్న, ఇరుగురాల అంజన్న, కల్లేపల్లి శ్రీను, నాగుల మల్యాల నరసింహాచారి, ఎండీ జలీల్ ఉన్నారు.

**ధర్మారంలో హర్షాతిరేకాలు**

ధర్మారం,అక్టోబర్15: బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ధర్మారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ అధ్వర్యంలో సంబురాలు జరిపారు. అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పటాకులు కాల్చారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా, ధర్మపురి నియోజక వర్గంలో వరసగా 7వ సారి ఎమ్మెల్యేగా కొప్పుల ఈశ్వర్ ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు,ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు, సూరమల్ల శ్రీనివాస్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ,పార్టీ మండల అధికార ప్రతినిధి గుర్రం మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల లత, మహిళా విభాగం పట్టణ అధ్యక్షు రాలు దేవి లావణ్య, మండల ఉపాధ్యక్షుడు నాడెం శ్రీనివాస్, అనుబంధ విభాగాల బాధ్యులు దేవి నళినీ కాంత్, దేవి వంశీకృష్ణ, అజ్మీరా మల్లేశం, దేవి రాజేందర్, సల్వాజీ మాధవరావు, బండవరం సుమన్, నాయకులు కాంపెల్లి చంద్ర శేఖర్,కోమటిరెడ్డి మల్లారెడ్డి, రాగుల చిన్న మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమానికి ప్రాధాన్యం**

ఓదెల, అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రజా సంక్షేమాని ప్రాధాన్యం ఇచ్చారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడారు. ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తున్నదని చెప్పారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు బండారి ఐలయ్య యాదవ్, ఢిల్లీ శంకర్, పాకాల సంపత్‌రెడ్డి, మద్దెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**సంబురాలు**

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్15: సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించడంపై బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో పటాకులు కాల్చి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ నిదాన పురం దేవయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా మహేందర్

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 15: మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా పెద్దపల్లి మండలం రాగినేడుకు చెందిన చింతపండు మహేందర్ పటేల్ నియామకమయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్‌గా మహేందర్ పటేల్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముకుంద అనిల్, రాష్ట్ర కార్యదర్శులు బండి రమేష్ పటేల్, మోహన్‌పటేల్, అధికార ప్రతినిధి అరుణ్‌పటేల్, యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి పటేల్, తొగరి రమేష్‌పటేల్, చందు పటేల్, దొడ్ల రాజ్‌కుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శోభాయాత్ర

సుల్తానాబాద్, అక్టోబర్ 15 : స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి వారి శోభఋయాత్రను ఆదివారం వైభవంగా నిర్వహించారు. హోమ పూజ అనంతరం పల్ల కుటుంబ సభ్యులు రూ. 4 లక్షలతో ప్రత్యేకంగా నిర్మించిన రథాన్ని అలయానికి బహుకరించారు. కొత్త రథంలో స్వామి వారిని ఊరేగించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతా రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, బిరుదు కృష్ణ, ముస్త్యాల రవీందర్, పల్ల కుటుంబ సభ్యులు పల్ల మురళీదర్ పల్ల కిషన్,కొలెటి మారుతి, పల్ల శ్రీనివాస్, పల్ల అనిల్, పల్ల శివ, అల్లెంకి సత్యనారాయణ, పల్ల సురేష్, పల్ల వాసు, పల్ల సంతోష్, పల్ల మహేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



జూలపల్లి : పూజలు చేస్తున్న భక్తులు



కాల్వశ్రీరాంపూర్ : పూజలు చేస్తున్న భక్తులు

పెద్దపల్లి రూరల్/పెద్దపల్లి కమాన్/జూలపల్లి/ ఓదెల/ ఎలిగేడు/ కాల్వశ్రీరాంపూర్/ధర్మారం అక్టోబర్ 14: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రం లోని పలు ఆలయాల ఆవరణల్లో, ప్రధాన కూడల్లో ప్రత్యేక మండపాలు ఏర్పాటు దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో భక్తులు అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మొదటి రోజు అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. కాల్వశ్రీరాంపూర్‌లో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అమ్మవారికి పూజలు చేశారు. పలుచోట్ల యువకులు భవానీ దీక్ష స్వీకరించి దుర్గామాతకు పూజలు చేశారు.జూలపల్లిలో మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ దుర్గామాతను దర్శించుకుని పూజలు చేశారు. మూడోసారి పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డి గెలవాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు.



పెద్దపల్లి రూరల్ : పూజలు చేస్తున్న భక్తులు



ధర్మారం: పూజలు చేస్తున్న భక్తులు

## కాంగ్రెసోళ్ల మాటలు నీటి మూటలు

- మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్15: కేవలం ఎన్నికలప్పుడే కనిపించే కాంగ్రెసోళ్ల మాటలు నీటి మూటలె అని మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి విమర్శించారు. పట్టణంలోని 30, 34, 36వ వార్డుల్లో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వారంటీలేని కాంగ్రెస్ గ్యారెంటీలు ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. వైస్ చైర్ పర్సన్ నాజ్మీన్ సుల్తానామొబిన్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, అష్రఫ్, శ్రీధర్, బీఆఎస్ పట్టణాధ్యాక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ తబ్రేజ్ పాల్గొన్నారు.

**'దాసరి'ని మరోసారి ఆశీర్వదించండి**



ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలతారెడ్డి

ఓదెల, అక్టోబర్ 15: తొమ్మిదేళ్లలో పెద్దపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని మరసారి ఆశీర్వదించాలని దాసరి పుష్పలతారెడ్డి కోరారు. ఓదెలలో ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. మహిళలు మంగళహారతులతో తరలి వచ్చి ఆమెకు బొట్టు పెట్టి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో మహిళలతో భారీ ర్యాలీ తీశారు. ఎంపీపీ కునారపు రేణుకాదేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, నాయకులు పందెన నర్సింగం, తీర్థాల కుమార్, కనికిరెడ్డి సతీశ్, పోలోజు రమేశ్, పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, బోడకుంట నరేశ్, వంగ రాయమల్లు, రాచర్ల కుమార్, బుద్దె కుమార్, మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, మార్క రవి, పడాల మల్లయ్య, రమేష్, పందెన భారతి, మంద విజయ, కనికిరెడ్డి కీర్తి పాల్గొన్నారు.

**సుల్తానాబాద్‌లో..**

సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 15 : పట్టణంలోని యాదవనగర్‌లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, మున్సి పల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు రాజమల్లయ్య, కన్వీనర్లు దీకొండ భూమేశ్‌కుమార్, లంకదాసరి రవీందర్, సర్పంచులు సాగర్‌రావు, గుజేట్టి దేవమ్మ-వెంకన్న, కల్వాల శ్రావణ్‌కుమార్, అనిత-తిరుపతి, నాయకులు కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్,అనుమాల బాపురావు, తిప్పారపు దయాకర్, కాసర్ల మధుసూదన్‌రెడ్డి, కనవేణి సతీశ్, సాజిద్, సమీర్, వేముల కిరణ్, అమ్ములు భూమయ్య, గెల్లు ముత్యాలు, ఎల్‌రావు, డాక్టర్ కలీం, గాజుల అరుణ్, వాహిద్, కార్యకర్తలు తదితరులున్నారు.

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 15: మండలంలోని కొత్తపల్లిలో దాసరి ప్రశాంత్ రెడ్డి ప్రచారం చేశారు. రాఘవాపూర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు మర్కులక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, సలేంద్ర రాములుయాదవ్, నర్ల పోల్‌రాజుయాదవ్, నర్ల అంజయ్యాయాదవ్, సర్పంచ్ ఆడెపు వెంకటేశం, ఎంపీటీసీలు తోట శ్రీనివాస్, జక్కుల రుక్కమ్మ లక్ష్మి నారాయణ, కలవేన సాయి, నాయకులు విక్రమ్‌గౌడ్, యువజన చొప్పరి అన్వేశ్, మెట్టు సమ్మయ్యగౌడ్, అంతగిరి కొమురయ్య, గాండ్ల సదయ్య, అర్కుటి రామస్వామియాదవ్, వొడ్నాల శంకర్, మండల అధ్యక్షురాలు దాల్ స్వప్న, కలవేనకుమార్ పాల్గొన్నారు.

**జూలపల్లి మండలంలో..**

జూలపల్లి, అక్టోబర్ 15 : వెంకట్రావ్‌పల్లిలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. ప్రభుత్వం పనితీరు, సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. మహిళలకు బొట్టుపెట్టి మూడోసారి మనోహర్‌రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, సర్పంచ్ రేశవేని రాధ, ఎంపీటీసీ పల్లె స్వరూప, నాయకులు మచ్చ యాదగిరి, పల్లె ప్రసాద్, కొమ్మ మల్లేశం, ఎర్రోల్ల రాములు, సంకెండ్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సెంటినరీకాలనీలో రూ. 60 వేల పట్టివేత

రామగిరి, అక్టోబర్ 15: మండలంలోని సెంటినరీకాలనీ మార్కెట్ చౌరస్తా వద్ద ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. మంథని మండలం గోపాలపురం గ్రామానికి చెందిన అయినాల సాయి రూ.60,350 నగదు తీసుకవెళ్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు రామగిరి ఎస్ఐ రవి ప్రసాద్ తెలిపారు. చర్యల కోసం ఎన్నికల అధికారులకు పంపిస్తామని పేర్కొన్నారు.